# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 03-04-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ భారత్, థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సాంస్కృతిక ఆధ్యాత్మిక సంబంధాలు ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు.
- ❖ వక్ఫ్ సవరణ బిల్లు, 2025పై ఈ రోజు రాజ్యసభలో చర్చ కొనసాగుతోంది.
- ❖ మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించడాన్ని ధృవీకరిస్తూ.. లోక్‌సభ మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది.
- ❖ వక్ఫ్ చట్టాన్ని దేశంలో నూతన సంస్కరణగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అభివర్ణించారు.
- ❖ ఆహార నాణ్యతను నిర్ధారించడానికి త్వరలో 100 ఆహార పరీక్షా ప్రయోగశాలలను నిర్మిస్తామని కేంద్రమంత్రి చిరాగ్ పాస్వాన్ తెలిపారు.

==================

భారతదేశం - థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సాంస్కృతిక ఆధ్యాత్మిక సంబంధాలు ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. బిమ్‌స్టెక్ 6వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి ఈ రోజు థాయిలాండ్ చేరుకున్నారు. సమాచార సాంకేతిక రంగం, సముద్రయానం, ఎంఎస్ఎంఈ, హస్తకళలు, చేనేత రంగాలతో సహా వివిధ రంగాలలో సహకారం కోసం 6 ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడుతూ... ఈశాన్య భారతదేశం థాయిలాండ్ దేశాల మధ్య పర్యాటకం, సంస్కృతి విద్యా రంగాలలో పరస్పర సహకారం ఉందన్నారు. బౌద్ధమతం రెండు దేశాల ప్రజలను అనుసంధానించిందని నరేంద్ర మోడీ పేర్కొంటూ...

(వాయిస్ 35 సెకన్లు)

==================

వక్ఫ్ సవరణ బిల్లు, 2025పై ఈ రోజు రాజ్యసభలో చర్చ కొనసాగుతోంది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణను క్రమబద్ధీకరించడం ఈ బిల్లు లక్ష్యమని కేంద్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కిరణ్ రిజిజూ తెలిపారు. ఆస్తి నిర్వహణలో పారదర్శకతను పెంచడం, వక్ఫ్ బోర్డు స్థానిక అధికారుల మధ్య సమన్వయాన్ని క్రమబద్ధీకరించడం వాటాదారుల హక్కులను రక్షించడం ద్వారా పాలనను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యాలుగా వెల్లడించారు. ఈ చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ బిల్లు తప్పుదారి పట్టించేదిగా ఉందన్నారు. విమర్శించారు. హుస్సేన్ ప్రసంగం మధ్యలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ.. వక్ఫ్ బిల్లు విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. అలాగే ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొంటూ... డిఎంకెకు చెందిన తిరుచ్చి ఎంపీ శివ బిల్లును వ్యతిరేకించారు. టిఎంసికి చెందిన ఎంపీ మొహమ్మద్ నదీముల్ హక్ మాట్లాడుతూ... ఈ బిల్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విరుద్ధమన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఎంపీ సంజయ్ సింగ్ ఈ బిల్లును రాజ్యాంగ విరుద్ధమని.. ప్రభుత్వం దీనిని వెనక్కి తీసుకోవాలని కోరారు.

==================

వక్ఫ్ చట్టం దేశంలో నూతన సంస్కరణగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు 2025పై ఈ రోజు జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ... వక్ఫ్ బిల్లు ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. వక్ఫ్ విరాళంగా ఇచ్చిన ఆస్తులను చట్టవిరుద్ధంగా విక్రయించడానికి ప్రయత్నించే వారిని జవాబుదారీగా ఉంచే బాధ్యత వక్ఫ్ బోర్డుపై ఉంటుందని ఆయన గుర్తు చేశారు. వక్ఫ 'వక్ఫ్ బోర్డు' అనేవి విభిన్న సంస్థలుగా పేర్కొన్నారు. ముస్లిమేతర సభ్యులు 'వక్ఫ్ కౌన్సిల్' వక్ఫ్ బోర్డు'లో భాగంగా ఉంటారు కానీ, 'వక్ఫ్'లో కాదని ఆయన వివరించారు. వారి పాత్ర మతపరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కాదని అమిత్ షా పేర్కొంటూ...

(వాయిస్ 35 సెకన్లు)

==================

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించడాన్ని ధృవీకరిస్తూ... ఈ రోజు లోక్‌సభ మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది. ఈ అంశంపై లోక్‌సభలో కొద్దిసేపు చర్చ జరిగింది. ఈ సందర్భంగా మణిపూర్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా మణిపూర్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోలేదని, శాంతియుత పరిష్కారం కోసం మైతీ, కుకీ సామాజిక వర్గాలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని కోరుకుంటున్నామన్నారు. తమ పార్టీ కూడా తీర్మానానికి మద్దతు ఇస్తుందని టిఎంసి సభ్యులు సయానిఘోష్ పేర్కొన్నారు.

==================

నిర్మాణాత్మక చర్చల ద్వారానే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్నారు. న్యూఢిల్లీలో రెండు రోజుల వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2025 ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎన్నో వైరుధ్యాలు ఉన్నప్పటికీ భారత పార్లమెంట్ ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. వాదనలతో కాకుండా.. నిర్మాణాత్మక సంభాషణల ద్వారా పౌరుల హృదయాలను గెలుచుకోవాలని ఆయన సూచించారు. దేశానికి తొలి ప్రాధాన్యం ఇచ్చేలా యువత ఉండాలని కేంద్ర మంత్రి ఆకాంక్షించారు.

విరామం

==================

సైనికులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఆర్మీ మెడికల్ కోర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈ రోజు జరిగిన ఆర్మీ మెడికల్ కార్ప్స్ 261వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వైద్య రంగం ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరివర్తన దశలో ఉందని చెప్పారు. కృత్రిమ మేధను (ఏఐ)ని స్వీకరించడంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో పరిశోధనలు చేయడంలో ఆర్మీ మెడికల్ కోర్‌ను చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు.

==================

ఆహార నాణ్యతను నిర్ధారించడానికి దేశంలో త్వరలో 100 ఆహార పరీక్షా ప్రయోగశాలలను నిర్మిస్తామని కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్ తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ... ఆహార ఉత్పత్తుల నాణ్యతపై ప్రభుత్వం రాజీపడదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 205 ఆహార పరీక్షా ప్రయోగశాలలు పని చేస్తున్నాయని, వీటిని 503 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించామని తెలిపారు. భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ గత 2 సంవత్సరాలలో 3 లక్షలకు పైగా నమూనాలను విశ్లేషించిందని తెలిపారు. అలాగే, 13 వేల నమూనాలను సురక్షితంగా లేవని గుర్తించిందని కేంద్రమంత్రి వెల్లడించారు. వీటికి సంబంధించిన 2 వేల మందికి పైగా వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని చిరాగ్ పాస్వాన్ పేర్కొంటూ...

(వాయిస్ 25 సెకన్లు)

==================

బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశం ఫలవంతం అవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రేపు థాయిలాండ్‌లో జరిగే 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఈ పర్యటనపైన ఆయన మాట్లాడుతూ... గత దశాబ్దంలో బంగాళాఖాతం ప్రాంతంలో ప్రాంతీయ అభివృద్ధి, ఆర్థిక పురోగతిని ప్రోత్సహించడానికి బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (బిమ్‌స్టెక్) ఒక ముఖ్యమైన వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. భౌగోళికంగా భారతదేశం ఈశాన్య ప్రాంతం బిమ్‌స్టెక్‌కు గుండెకాయగా ఉందని గుర్తు చేశారు. రాబోయే మూడు రోజుల్లో బిమ్‌స్టెక్ దేశాలతో భారతదేశ సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటానని ప్రధానమంత్రి చెప్పారు.

==================

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో భాగంగా ఈడెన్ గార్డెన్ వేదికగా ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది.

==================

రానున్న రోజులలో ఢిల్లీ, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) పేర్కొంది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రజలకు సూచించింది. ఈ నెల 7వ తేదీ నాటికి ఢిల్లీలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. కాగా, రాబోయే వారం రోజులలో రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఎండలు అధికమవుతాయని ఐఎండి అంచనా వేసింది.

==================
==================